# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

గురువారం / 08.02.2024







## ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన ఆప్

**తెలంగాణవీణ,జాతీయం :** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ, మరోసారి కీలక ప్రకటన చేసింది. అసోం నుంచి ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది. ఇండియా కూటమి తమ నిర్ణయాన్ని స్వాగతిస్తుందని ఆశిస్తున్నట్లు ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ తెలిపారు. డిబ్రూగఢ్ నుంచి మనోజ్ ధనోహర్, గువాహాటి నుంచి భవెన్ చౌదరి, సోనిత్‌పూర్ నుంచి రిషి రాజ్‌ను బరిలోకి దింపుతున్నట్లు ప్రకటించారు. సీట్ల సర్దుబాటుపై ఇండియా కూటమితో జరిగిన చర్చలు ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం వల్ల విసిగిపోయామని ఎంపీ సందీప్ పాఠక్ చెప్పారు. ఎన్నికల్లో గెలవడమే ముఖ్యమని, తాము కూటమితోనే ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు ఇంకా తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని, మూడు స్థానాలకు వెంటనే సన్నాహాలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమిలో నిర్ణయాలు త్వరగా తీసుకోవాలని కోరారు.





## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

# త్వరలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం - గవర్నర్



**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** తెలంగాణలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. ముందుగా కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ తమిళిసై.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెను తొలగించారన్నారు. ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

* గవర్నర్ ప్రసంగం లో కీలక అంశాలు..

**అధికారమున్నదని హద్దుపద్దులేక అన్యాయమార్గాలను నార్జింపబూనిన అచ్చి వచ్చే రోజులంతమైనాయి అచ్చి వచ్చే రోజులంతమైనాయి అని పద్యం తో మొదలు పెట్టిన గవర్నర్**

* మూసీ ని అభివృద్ధి చేసి ఉపాధి కల్పిస్తాం
* ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వ పాలన సాగుతోంది.
* ప్రజలకు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చింది.
* ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం రాష్ట్రంలో ఉంది.
* ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నాశనమైంది. దాన్ని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి.
* 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేస్తున్నాం.
* అన్ని గ్యారెంటీలను నిర్ణీత సమయంలో అమలు చేస్తాం.
* త్వరలో మరో రెండు గ్యారెంటీలను అమల్లోకి తెస్తాం.
* 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తాం.
* మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నాం.
* అర్హులకు రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం.
* ప్రజాభవన్ ను ప్రజల కోసమే వినియోగిస్తున్నాం.
* 2 లక్షల ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించాం.
* చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ఆదుకుంటాం. ఎంఎస్ఎంఈకి కొత్త పాలసీ తీసుకొస్తాం.
* పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.
* దేశ ఏఐ క్యాపిటల్ గా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తాం.
* టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేస్తున్నాం.
* గ్రీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తాం. కార్బర్ ఉద్గారాలను తగ్గిస్తాం.
* ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ అందిస్తాం.
* రాష్ట్రంలో 10 నుంచి 12 ఫార్మా విలేజ్ లు ఏర్పాటు చేస్తాం.
* రాష్ట్రానికి కొత్తగా రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
* ప్రజలపై పన్నుల భారం పడకుండా చూస్తాం.
* గత అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం.

## మరోసారి పార్లమెంట్ ముట్టడికి అన్నదాతల పిలుపు

**తెలంగాణవీణ,జాతీయం :** తెలంగాణవీణ,జాతీయం : అన్నదాతలు మరోసారి పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చారు. డిమాండ్ల పరిష్కారం కోసం భారీగా నోయిడా, హర్యానా, యూపీ నుంచి పెద్ద ఎత్తున రైతులు బయల్దేరారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రైతులు ఢిల్లీలోకి ప్రవేశించకుండా సరిహద్దుల్లో భారీగా పోలీస్ బలగాలు మోహరించారు. ఇనుప కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇక ఢిల్లీలోకి వచ్చే వాహనాలన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయియి. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



గ్రేటర్ నోయిడాలోని 140కి పైగా గ్రామాల రైతులు తమ ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం పార్లమెంట్ వైపు పాదయాత్రను ప్రారంభించారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అధికారులు సేకరించిన భూమిలో తమ కుటుంబాలకు 10% నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టుల కోసం భూమిని సేకరించినప్పుడు మార్కెట్ ధరల ఆధారంగా అదనపు ద్రవ్య పరిహారాన్ని కూడా ఇవ్వాలని వారు కోరుతున్నారు. రైతులంతా ఢిల్లీ మార్చ్ చేపట్టడంతో నోయిడా సరిహద్దుల్లో వాహనాలతో కిక్కిరిసోయాయి.

## లక్ష ఏళ్లలో అత్యధిక ఉష్ణోగ్రతల ఇదే ప్రథమం



* పెరుగుతున్న భూతాపం
* 1.52 డిగ్రీల మేర పెరిగిన భూ ఉష్ణోగ్రత
* 2024లోనూ వాతావరణ వైపరీత్యాలు కొనసాగుతాయన్న శాస్త్రవేత్తలు

* రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్న కేంద్ర ఎన్నికల సంఘం
* తెలంగాణలో మూడు, ఏపీలో మూడు రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్
* ఇవ్వాళ్టి నుంచి ఈ నెల 15 వరకు నామినేషన్ల స్వీకరణ



# సీఎం వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ కవిత కౌంటర్



**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందించారు ఎమ్మెల్సీ కవిత. 'తెలంగాణ తల్లి విగ్రహం నాలా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు.. నేనూ తెలంగాణ బిడ్డనే కదా.?' అని కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి నియామకంపై అనేక అభ్యంతరాలు వస్తున్నాయన్నారు. అలాగే అవినీతి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని తెలిపారు. ఆయనను పదవి నుంచి తొలగించి జ్యూడిషియల్ ఎంక్వైరీ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన పనులు తామ ప్రభుత్వం చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణలో కరెంట్ కోతలు మొదలయ్యాయని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్లుగా, తెలంగాణ అసెంబ్లీలో అడ్వైజర్లుగా ఆంధ్రా వాళ్లు ఎందుకని ప్రశ్నించారు. గతంలో తనకు సలహాదారులే వద్దన్న రేవంత్ ఇప్పుడు ఎందుకు నియమించుకుంటున్నారని ప్రశ్నించారు.

# నేడు ఢిల్లీకి సీఎం జగన్



**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హస్తినలో హీట్ పెంచుతున్నాయి.. నిన్నటి నిన్న ఢిల్లీ వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి చర్చలు జరిపారు.. ఈ రోజు ఉదయం ఆయన హస్తిన పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు సిద్ధం అయ్యారు.. ఈ రోజు రాత్రికి ఢిల్లీ చేరుకోనున్న సీఎం జగన్.. రేపు ఉదయం ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు. ఇతర కేబినెట్ మంత్రులను కూడా సీఎం జగన్ కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి..

## వైసీపీ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు



**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. రాజ్యసభ ఎన్నికల కసరత్తు ప్రారంభించింది.. మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. వైసీపీ రాజ్యసభ అభ్యర్థులుగా వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, మేడ రఘునాథ్ రెడ్డి పేర్లు ఫైనల్ చేశారు.. అయితే, ఇవాళ అధికారికంగా వైసీపీ అధిష్టానం ప్రకటించనుంది.. ఇక, సీఎం వైఎస్ జగన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు ముగురు రాజ్యసభ వైసీపీ అభ్యర్థులు.. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో వైఎస్ జగన్‌ను కలిసిన గొల్ల బాబు రావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి.. తమ పేర్లను రాజ్యసభ ఎన్నికలకు ఖరారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.